# మనం మెదక్
సంగారెడ్డి సిద్దిపేట

బుధవారం । 15 । నవంబర్ । 2023 । పేజీలు : 9


## బిఆర్ఎస్ పాలనలో ఒక తరం భవిష్యత్ కోల్పోయింది

-కోమటి చెరువు పేరుతో కోట్ల రూపాయలు స్వాహా

-రేషన్ కార్డు ఇవ్వలేని ఏకైక ప్రభుత్వం బిఆర్ఎస్

-బీజేపి సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి



8 లో



2 లో

## గంపగుత్తగా...

ఓట్లన్నీ బిఆర్ఎస్‌కే.... ఏకగ్రీవ తీర్మానాలు



# రేషన్ కార్డే ఇవ్వనోడు సన్నబియ్యం ఎలా ఇస్తాడు?

-నేటికీ రుణమాఫీ చేయకుండా రైతులపై వడ్డీ భారం

-అటవీ భూమికి సంబంధించి పట్టాల పంపిణీకి కృషి చేస్తా

-దుబ్బాక అసెంబ్లీ బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు



దుబ్బాక/చేగుంట, నవంబర్ 14, మనం న్యూస్: రేషన్ కార్డు ఇవ్వనోడు సన్నబియ్యం ఇస్తానంటే ఏ విధంగా నమ్ముతామని, తెలంగాణ ప్రజల సొమ్ముతో ఎన్నికల పేరుతో దుర్మార్గాలకు పాల్పడుతున్న ప్రభుత్వం బిఆర్ఎస్ అని దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు విమర్శించారు. చేగుంట మండల పరిధిలోని ఇబ్రహీంపూర్, రుక్మాపూర్, కరీంనగర్, సోమ్లా తండాలలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో ఆయనకు మహిళలు మంగళహారతులు, బతుకమ్మలు, బోనాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొమ్మిదేళ్ల పాలనా కాలంలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వనోడు ఎన్నికల్లో గెలిచిన తర్వాత సన్నబియ్యం ఇస్తానంటే ఎలా నమ్ముతామని ప్రశ్నించారు. కొత్త పింఛన్‌లు ఇవ్వనోడు రూ.5 వేల పింఛన్ ఇస్తా అంటే నమ్మే స్థితిలో ప్రజలు లేరని, గ్రామాల్లో డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వనోడు ఇల్లు కట్టుకోవడానికి గృహలక్ష్మి ఇస్తానంటే ప్రజలు నమ్మే స్థితిలో లేరని వ్యంగ్యంగా విమర్శించారు. నాలుగున్నరేళ్ల క్రితం రైతురుణమాఫీ మిగతా 6లో..

## తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చిన కేసీఆర్

- బీజేపి అంటేనే అబద్ధాల పార్టీ
- బీజేపి, బిఆర్ఎస్ రెండు ఒకేగూటి పక్షులు
- కాంగ్రెస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి
- దుబ్బాక కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

2 లో



## కేసీఆర్ లేకుంటే కేటీఆర్‌ది బిచ్చపు బతుకే

- పొన్నం గెలిస్తే చుక్కలు చూపిస్తాడు
- కాళ్లు మొక్కించుకునే ఎమ్మెల్యే మనకు అవసరమా
- అక్కడ చెల్లని పైస..ఇక్కడ చెల్లునా
- జెఎస్ఆర్..శ్రీరామ్‌లు రామలక్ష్మణులు
- రామరాజ్యమా..? రజాకార్ల రాజ్యమా..?
- బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్‌కుమార్



హుస్నాబాద్, నవంబర్ 14, మనం న్యూస్: కేసీఆర్ లేకుంటే కేటీఆర్‌ది బిచ్చపు బతుకు అయ్యేదని బిజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ కుమార్ విమర్శించారు. పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బిజేపీ నిర్వహించిన కార్నర్ మీటింగ్‌లో ఆయన పాల్గొని ప్రసంగించారు. బండి సంజయ్ కుమార్‌కు డప్పు చప్పుళ్ళు, కోలాటలు, లంబాడీల నృత్యాల మధ్య బిజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఘనస్వాగతం పలికారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ అటు ఇటు గాని మిగతా 2లో..

# గంపగుత్తగా...

## -ఓట్లన్నీ బిఆర్ఎస్‌కే.... ఏకగ్రీవ తీర్మానాలు

సిద్దిపేట, నవంబర్ 14, మనం న్యూస్ ప్రతినిధిః ఎన్నికలప్పుడే వచ్చి హడావిడి చేసే నాయకులు మాకొద్దు... కష్టసుఖాల్లో ఆపద సమయాల్లో అండగా ఉండే హరీష్‌రావు వెంటే మేమంతా అంటూ సిద్దిపేట జనం మరోసారి జై కొడుతున్నారు. గత ఎన్నికల్లోనే రికార్డు మెజార్టీని అందించిన సిద్దిపేట ప్రజలు మరోమారు ఆ రికార్డును బద్ధలు కొట్టేందుకు ఏకమవుతున్నారు. సిద్దిపేట బిఆర్ఎస్ అభ్యర్థిగా ఏడవ సారి బరిలో ఉన్న హరీష్‌రావు బిఆర్ఎస్ పార్టీ స్టార్ క్యాంపెయినర్‌గా వివిధ నియోజకవర్గాల గెలుపు బాధ్యతలను భుజన వేసుకొని తిరుగుతుండడంతో స్థానిక నేతలే అభ్యర్థుల్లా అఖండ మెజార్టీ కోసం ప్రణాళికలు చేస్తున్నారు. గతంలో మాదిరిగానే మరోమారు సిద్దిపేట జనం హరీష్‌రావుకు నీరాజనం పట్టనుంది. ఇప్పటికే పదికిపైగా గ్రామాలు గంపగుత్తగా ఓట్లన్నీ హరీష్‌రావుకే అంటూ తీర్మానం చేయగా కుల సంఘాలు, యూనియన్‌లు సైతం బిఆర్ఎస్‌కే జై కొడుతున్నాయి.

### -ఇబ్రహీంపూర్‌లో ఏకగ్రీవం

హరీష్‌రావు దత్తత గ్రామమైన ఇబ్రహీంపూర్ జాతీయ అవార్డును గెలుచుకుంది. ఒకప్పుడు ఇబ్రహీంపూర్ అంటే ఆ గ్రామం ఉందా అని అడిగిని పరిస్థితి నుండి జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు హరీష్‌రావు ప్రత్యేక చొరవ చూపడం, స్థానిక ప్రజాప్రతినిధులు సైతం తూచ తప్పకుండా ఆయన ఆలోచనలతో అడుగేయడంతో జాతీయ స్థాయిలో పేరు తెచ్చుకుంది ఇబ్రహీంపూర్ గత ఎన్నికల్లో మాదిరిగానే ఈ ఎన్నికల్లోనూ గ్రామమంతా ఏకమై హరీష్‌రావు వెంటే మేమంతా అంటూ నినదించారు. ఎంపిపి బాలకృష్ణ, జెడ్పీటిసి కుంభాల లక్ష్మి, మండల పార్టీ అధ్యక్షులు ఎల్లయ్య, వైస్ ఎంపిపి సంతోష్‌కుమార్, సీనియర్ నాయకులు ఎల్లారెడ్డిలకు గ్రామస్తులు ఏకగ్రీవ తీర్మానాన్ని అందజేశారు.

### -పెద్దలింగారెడ్డిపల్లిలోనూ

పెద్దలింగారెడ్డిపల్లి గ్రామంలోనూ ఆయా కుల సంఘాలు బిఆర్ఎస్‌కే జై అంటూ నినదించాయి. గ్రామంలోని రెడ్డి సంఘం, ముదిరాజ్ సంఘం, అంబేద్కర్ సంఘం, మైనార్టీ సంఘం, వడ్డెర సంఘం, సుతారి సంఘం, ఆటో యూనియన్, ట్రాక్టర్ యూనియన్‌లు సంపూర్ణ మద్ధతును ప్రకటించి ఏకగ్రీవ తీర్మానాలను అందజేశాయి. అదేవిధంగా బచ్చాయిపల్లి గ్రామస్తులు హరీష్‌రావు వెంటే మేమంతా అంటూ ముక్తకంఠంతో నినదించాయి. ఏ ఆపద వచ్చినా ఆదుకునే హరీష్‌రావుకే అండగా ఉంటామంటూ గ్రామంలోని ముదిరాజ్ కుటుంబాలన్నీ ఏకమై ఏకగ్రీవ తీర్మాణం చేశాయి. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అభివృద్ధిలో అయినా, సంక్షేమంలో అయినా సిద్దిపేటను ముందుంచిన హరీష్‌రావుకే తమ మద్ధతు ఉంటుందని, ఎన్నికలప్పుడు వచ్చే ప్రతిపక్షాల నాయకులకు మరోమారు డిపాజిట్లు కూడా దక్కవన్నారు.

# బాలల దినత్సోవం సందర్భంగా అనాథ పిల్లలకు దుస్తుల పంపిణీ



సంగారెడ్డి, నవంబర్ 14, మనం న్యూస్ః బాలల దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఓపెన్ షెల్టర్ ఫర్ బాయ్స్ అనాథ ఆశ్రమంలో మంగళవారం 32 మంది అనాథ పిల్లలకు పిఎంకే ఫౌండేషన్ ద్వారా పట్నం రవితేజ బట్టలు పంపిణీ చేశారు. కేకు కట్ చేసి పిల్లలకు కొత్త బట్టలు అందించారు. ఇకపై పిల్లలకు ఏ సమస్య ఉన్నా పట్నం మాణిక్యం ఫౌండేషన్ అండగా ఉంటుందన్నారు.



# కేసీఆర్ లేకుంటే కేటీఆర్‌ది బిచ్చపు బతుకే

మొదటి పేజీ తరువాయి..

పార్టీలకు ఓట్లేస్తే ఎటుకాకుండా పోతారన్నారు. కరీంనగర్‌లో పోటీ చేసి ఓడిపోయినాయన హుస్నాబాద్‌కు వచ్చి పోటీ చేస్తుండు అన్నారు. అక్కడ చెల్లని పైస ఇక్కడ చెల్లుతుందా..? ఇంకొకాయనకు ప్రతి ఒక్కరూ కాళ్ల మొక్కాలట కదా ఇలానే ఇంకెన్నాళ్లు మొక్కుదామంటూ ఆయన ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అందరూ సీఎంలే అని చివరకు పొన్నం ప్రభాకర్ కూడా డిప్యూటీ సీఎం అంట కదా అన్నారు. వీళ్ల కొట్లాటలో ప్రభుత్వం పడిపోతుంది మళ్లీ ఎన్నికలొస్తయ్ అన్నారు. కేసీఆర్ అంతటి గలీజు వ్యక్తి ఇంకొకరు లేరన్నారు. బిఆర్ఎస్ ఓడిపోతుందని తెలిసి కాంగ్రెస్ అభ్యర్థులకు పైసలిచ్చి గెలిపించుకునే పనిలో పడ్డారని ఆయన ఆరోపించారు. వాళ్లు గెలిస్తే బిఆర్ఎస్‌లోకి తీసుకుని ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలనే కుట్ర జరుగుతుందన్నారు. ఒక్కటి గుర్తుపెట్టుకోండి..మీకోసం పోరాడి యుద్ధం చేస్తున్నదేవరో ఆలోచించండి అన్నారు. హుస్నాబాద్ గౌరవెల్లి బాధితుల పై లాఠీచార్జ్ చేసి అరెస్టు చేసి జైలుకు పంపాలని చూస్తే వాళ్ల పక్షాన నిలిచిందెవరు అన్నారు. ఉద్యోగులు, నిరుద్యోగులు, రైతులు, పోలీసులు, విద్యార్థులు, మహిళలందరూ ఒక్కసారి ఆలోచించాలన్నారు. మీ కోసం గత ఐదేళ్లుగా కొట్లాడిందెవరు..జైలుకు పోయిందెవరు..లాఠీ దెబ్బలు తిన్నదెవరు అన్నారు. రేవంత్, ఉత్తమ్‌తో పాటు ఇక్కడున్న పొన్నం ప్రభాకర్ మీ కోసం ఒక్కసారైనా ఉద్యమించారా అంటూ ఆయన ప్రశ్నించారు. మీ కోసం బిఆర్ఎస్ సర్కార్ పై యుద్ధం చేసినందుకు రెండు సార్లు జైలుకు పంపండంతో పాటు 74 కేసులు పెట్టి కేసీఆర్ తనకు గిఫ్ట్ ఇచ్చారన్నారు. పొరపాటున బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అధికారంలోకి వస్తే తెలంగాణ ప్రజలు బిచ్చమెత్తుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలో ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా వెంటనే మళ్లీ ఎన్నికలు వస్తాయన్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వస్తే కేటీఆర్‌ను సీఎం చేస్తే హరీశ్‌రావు, కవిత, సంతోష్‌రావులు తల 10 మంది ఎమ్మెల్యేలను తీసుకొచ్చి బయటకు రావడంతో ప్రభుత్వం పడిపోతుందన్నారు. తెలంగాణలో సుస్థిర ప్రభుత్వం రావాలంటే బిజేపీతోనే సాధ్యమన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణలో కేసీఆర్ చేసిన అప్పులు పోతాయన్నారు. కేసీఆర్‌కు మైండ్





దొబ్బిందని బహుశా కంటి వెలుగు ఆపరేషన్ చేసుకోనట్లుందన్నారు. హుస్నాబాద్ వచ్చి సిద్దిపేట-ఎల్కతుర్తి జాతీయ రహదారి విస్తరణ పనులకు త్వరలోనే నిధులు మంజూరీ చేస్తానని కేసీఆర్ ప్రకటించిండు ఈ పనులకు కేంద్రం ఎప్పుడో రూ.578 కోట్లు కేటాయించి పనులను ప్రారంభించిందన్నారు. దయచేసి ప్రభుత్వ వ్యతిరేక ఓటును చీల్చకండి మీ కోసం పోరాడుతున్న బిజిపిని గెలిపించాలని కోరుతున్నాను అన్నారు. శ్రీరాం, జె.ఎస్.ఆర్‌లు ఇక్కడ బీజేపీకి రామలక్ష్మణులు అని ఇప్పటి వరకు అన్ని పార్టీలను ఆదరించి గెలిపించారని ఒక్కసారి బిజేపీ అభ్యర్థి శ్రీరామ్‌కు అవకాశమివ్వాలని ఆయన కోరారు. బిజేపి ఇచ్చిన మాటకు కట్టుబడే పార్టీ అన్నారు. మోదీ ఇచ్చిన హామీ మేరకు బిసి వ్యక్తి ముఖ్యమంత్రి కావడం ఖాయం అన్నారు. దళిత, బడుగు, బలహీన వర్గాలతో పాటు అగ్రవర్ణాల్లోని పేదలను కూడా ఆదుకున్న ఘనత బిజేపీదే అన్నారు. కేసీఆర్ రాష్ట్రాన్ని నాశం చేసి రూ.5 లక్షల కోట్లకు పైగా అప్పు చేసి పుట్టబోయే బిడ్డ పై కూడా లక్షా 20 వేల అప్పు మోపిండు అన్నారు. పొరపాటున కేసీఆర్ మళ్ళీ సీఎం అయితే అప్పు డబుల్ చేస్తడు.మోయలేని భారం మోపుతాడన్నాడు. ఉద్యోగులకు బదిలీల్లేవు, ప్రమోషన్లు లేవన్నారు. చివరకు సక్రమంగా జీతాలు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొంది అన్నారు. బిజిపి నిలదీస్తే తప్ప జీతాలు ఇవ్వడం లేదన్నారు. చివరకు మాపై లాఠీచార్జ్ చేస్తున్న పోలీసులకు ప్రమోషన్లు, బదిలీలు, డి.ఏ.లు లేక అల్లాడుతున్నారు అని ఆవేదన వ్యక్తం చేసారు. ఒక్కసారి ఆలోచించండి తప్పు చేస్తున్న బిఆర్ఎస్ నేతల పై లాఠీలు ఝుళిపించండి మీకెట్ల ప్రమోషన్లు, బదిలీలు రావో మేం చూస్తామన్నారు. తెలంగాణలో రామరాజ్యం కావాలో..రజాకార్ల రాజ్యం కావాలో ప్రజలే తెల్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజేపీ రాష్ట్ర కార్యదర్శి మూగ జయశ్రీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు జన్నపురెడ్డి సురేందర్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ గుర్రాల లక్ష్మారెడ్డి, కో-కన్వీనర్ జనగామ వేణుగోపాల్‌రావు, బిజేపి పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు, ఆయా మండలాల అధ్యక్షులు ఖమ్మం వెంకటేశం, విద్యాసాగర్, లక్ష్మీనారాయణ, చిరంజీవి, కౌన్సిలర్‌లు కోమటి స్వర్ణలత, మ్యాదరబోయిన వేణుయాదవ్, దొడ్డి శ్రీనివాస్ తదితరులున్నారు.

# తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చిన కేసీఆర్

దుబ్బాక, నవంబర్ 14, మనం న్యూస్ః పచ్చగా ఆర్థిక పెరుగుదలతో ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను తాగుబోతుల రాష్ట్రంగా మార్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని బొప్పాపూర్, ఎనగుర్తి, చౌదర్‌పల్లి, చిట్టాపూర్ గ్రామాల్లో ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో బిఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా బిఆర్ఎస్ పాలనలో గ్రామగ్రామాన బెల్టు షాపులు వెలిసి ప్రజల జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్నాయని, తెలంగాణను పూర్తిగా తాగుబోతుల రాష్ట్రంగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి, దళితబంధు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి ప్రభుత్వం పూర్తిగా మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్రంలో కేసీఆర్ మోసం చేస్తే, నియోజకవర్గంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు సైతం నియోజకవర్గ





ప్రజలను మోసం చేశారన్నారు. బీజేపి పార్టీ అంటేనే అబద్ధాల పార్టీ అని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు అన్యాయానికి గురయ్యారని, ఈసారి ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి అధికారం కట్టబెట్టేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో మొట్టమొదటగా ఉచిత కరెంటు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అని, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీపై సంతకం చేస్తుందన్నారు. బిఆర్ఎస్, బీజేపి పార్టీలు రెండూ ఒకే గూటి పక్షులని, గల్లీలో తిట్టుకుంటూ ఢిల్లీలో మంతనాలు జరుపుతూ తెలంగాణ ప్రజలను అమాయకులను చేసి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి పార్టీలకు ప్రజాక్షేత్రంలో ఉండే హక్కు లేదని, నిత్యం ప్రజా సంక్షేమాన్ని కాంక్షించే కాంగ్రెస్ పార్టీతోనే దుబ్బాక నియోజకవర్గంతోపాటు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కావున నియోజకవర్గ ప్రజలు తమ విలువైన ఓటును ఈనెల 30న జరిగే ఎన్నికల్లో హస్తం గుర్తుకు ఓటేసి తనను భారీ మెజార్టీతో గెలిపించి కాంగ్రెస్‌ను అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేయాలని ఆయన ఓటర్లను విజ్ఞప్తి చేశారు.

# కబ్జా రేపిన చిచ్చు

**-అధికార నాయకుల హస్తం ఉందంటూ కాంగ్రెస్ ఆరోపణ**

**-నిరాధార ఆరోపణలు వద్దంటున్న టీఆర్ఎస్ నేతలు**



బిఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి


సిద్దిపేట, నవంబర్ 14, మనం న్యూస్ ప్రతినిధిః పట్టణంలోని స్థానిక చిల్డ్రన్ పార్కులో పార్కు స్థలాన్ని ఆక్రమించి గత కొద్ది రోజులుగా అక్రమ నిర్మాణం జరుగుతోంది. కోట్లాది రూపాయల విలువైన స్థలం దర్జాగా కబ్జా అవుతుంటే అటు మున్సిపల్ యంత్రాంగం చూసీ చూడనట్లుగా వ్యవహరిస్తున్న తీరే రచ్చకు కారణమవుతోంది. నిత్యం వేలాది మంది ప్రయాణించే ప్రాంతం కావడం, మున్సిపల్ కార్యాలయానికి కూతవేటు దూరంలోనే ఉన్న చిల్డ్రన్ పార్కు కబ్జా చేస్తుందెవరో తెలియదు కానీ, ప్రతిపక్షాలకు, అధికార పార్టీ నాయకులకు మధ్య చిచ్చైతే రాజుకుంటుంది. అధికార నాయకుల కమీషన్‌ల దాహమే కబ్జాను ప్రోత్సహిస్తుందని కాంగ్రెస్ నాయకులు అంటుంటే ప్రభుత్వ స్థలాల కబ్జాను ఎట్టి పరిస్థితుల్లో తాము సహించమంటూ అధికార పార్టీ నేతలు పేర్కొంటున్నారు. విషయానికి వస్తే పార్కు కబ్జా జరుగుతున్న స్థలంలో కాంగ్రెస్ నాయకులు కాసేపు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అత్తు ఇమామ్ మాట్లాడుతూ సిద్దిపేట పట్టణాన్ని బిఆర్ఎస్‌కు రాసిచ్చినట్టుగానే అధికార పార్టీ నాయకులు విచ్చలవిడిగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. చిల్డ్రన్ పార్కులో ఉన్న స్థలం కబ్జాకు చేస్తుంది మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సు, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డిలే అంటూ ఆరోపించారు. యథేచ్ఛగా అక్రమ నిర్మాణం జరుగుతున్నా ఇదేంటని కమీషనర్‌ను అడిగితే తన దృష్టికి రాలేదంటూ సంపత్‌కుమార్ చెప్పడం సిగ్గుచేటన్నారు. కోట్ల రూపాయల స్థలాన్ని కబ్జాకు గురి కాకుండా కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, కబ్జా చేస్తున్న వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మజర్ మాలిక్, గయజుద్దీన్, అజ్మద్, హర్షద్, ప్రతాప్, బబ్లూ, పవన్, ఫయాజ్‌లు ఉన్నారు.

## -ఆరోపణలు అవాస్తవం

చిల్డ్రన్ పార్కు కబ్జా చేస్తుంది అధికార పార్టీ నాయకులే అంటూ మాట్లాడడాన్ని పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు కొండం సంపత్‌రెడ్డి ఖండించారు. కబ్జాకు గురవుతున్న విషయం తమకు మీడియా ద్వారానే తెలిసిందని, ఇందులో బిఆర్ఎస్ నేతలకు,మున్సిపల్ మాజీ ఛైర్మన్‌కు, తమకు ఎటువంటి సంబంధం లేదన్నారు. ప్రభుత్వ ఆస్తుల రక్షణకు తాము కట్టుబడి ఉన్నామని, కబ్జాకు ఎవరు పాల్పడినా ఉపేక్షించబోమన్నారు. ఈ విషయంపై తాము కూడా మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేశామని, ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలన్నారు. ఎన్నికల వేళ అధికార పార్టీపై బురదజల్లేందుకే కాంగ్రెస్ నాయకులు చిల్లర వేషాలు వేస్తున్నారని పేర్కొన్నారు.



కబ్జాకు గురవుతున్న చిల్డ్రన్ పార్కు



పార్కు వద్ద ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

# కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

## హ్యాట్రిక్ సీఎంగా నిలవనున్న కేసీఆర్

ములుగు, నవంబర్ 14, మనం న్యూస్ః కేసీఆర్‌ను మూడవసారి భారీ మెజార్టీతో గెలిపించాలని మండల ఎన్నికల పార్టీ ఇంచార్జ్ రవిందర్‌రావు, డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి, రాష్ట్ర యువత విభాగం ఉపాధ్యక్షులు జుబేర్ పాషాలు అన్నారు. మండల కేంద్రమైన తునికి బొల్లారం గ్రామంలో మంగళవారం పిఏసిఎస్ వైస్ ఛైర్మన్ కుక్కల నరేష్ గౌడ్, ఎంపిపి ఉపాధ్యక్షులు దేవేందర్‌రెడ్డి, మండల బిఆర్ఎస్ కార్యదర్శి కుక్కల బాబు గౌడ్, గ్రామ సర్పంచ్ పావని, జగదీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి సంక్షేమ పథకాలు కేసీఆర్ చేశారని, మూడవసారి మళ్లీ భారీ మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్, బీజేపి నాయకులు ఎన్నికలప్పుడే వస్తారని, ఎన్నికల తర్వాత ఎవరు కూడా కనిపించరన్నారు. కావున ప్రజలంతా తమ ఓటును కారు గుర్తుకు వేసి కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి అర్జున్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర కార్యదర్శి అంజన్ గౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సలీం, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు గణేష్ గుప్త, కేబిఆర్ ఫౌండేషన్ ఛైర్మన్ కొన్యాల బాల్‌రెడ్డి, ఏఎంసి ఉపాధ్యక్షులు కోడూరి



భూపాల్‌రెడ్డి, మండల బిసి సెల్ అధ్యక్షులు పల్లె బాబు ముదిరాజ్, మండల మహిళా అధ్యక్షురాలు వంగ అక్షితరెడ్డి, ఎంపిటిసిలు లింగారెడ్డి, రాజేందర్‌రెడ్డి, హరిబాబు, సీనియర్ నాయకులు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## గురుకుల పాఠశాలలో 15 సిసి కెమెరాలు దొంగిలించిన దుండగులు

### దర్యాప్తు చేస్తున్న పోలీసులు

మిరుదొడ్డి, నవంబర్ 14, మనం న్యూస్ః నేరాలను అదుపు చేయడానికి ఏర్పాటు చేసిన సిసి కెమెరాలను దుండగులు ఎత్తుకెళ్లిన సంఘటన మిరుదొడ్డి మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని అల్వాల చెప్యాల చౌరస్తాలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం అర్ధరాత్రి దుండగులు 15 సిసి కెమెరాలు ఎత్తుకెళ్లినట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు. హాస్టల్ ఆవరణలో మొత్తం 16 సిసి కెమెరాలు ఉండగా, ఒకే సిసి కెమెరా మిగిలిందన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ ధనలక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయడం జరుగుతుందన్నారు. హాస్టల్‌లో దొంగతనం చోటు చేసుకోవడం, దొంగలను పట్టుకోవడానికి ఏర్పాటు చేసిన హై క్వాలిటీ సిసి కెమెరాలు ఎత్తుకెళ్లడం మండలంలో చర్చనీయాంశంగా మారింది. సుమారు రూ. 3 లక్షల 50 వేల వరకు సిసి కెమెరాల ఖరీదు ఉంటుందన్నారు. త్వరలోనే దుండగులను పట్టుకుంటామని ఎస్ఐ నరేష్ వెల్లడించారు.



# బిఆర్ఎస్‌కే మద్ధతు తెలుపుతున్న ప్రజలు

**రాజకీయ పబ్బం గడుపుకోవడానికే ప్రతిపక్షాల ఆరాటం**

**బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు చార్వాక కుమార్**

మిరుదొడ్డి, నవంబర్ 14, మనం న్యూస్ః గ్రామ గ్రామాన మేము బిఆర్ఎస్ పార్టీకే ఓటేస్తామంటూ ప్రజలు చెప్తున్నారని బిఆర్ఎస్ యువజన విభాగం మండల అధ్యక్షులు చార్వాక కుమార్ అన్నారు. మంగళవారం మిరుదొడ్డి మండల కేంద్రంలో యువ నాయకులతో కలిసి ఇంటింటి సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను చూసి ప్రజలు కారు గుర్తుకే ఓటేస్తామంటున్నారన్నారు. ప్రతిపక్ష పార్టీల నాయకులు కేవలం వారి రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే గ్రామాల్లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, 24 గంటల ఉచిత విద్యుత్ ప్రాజెక్టులతో రైతులకు సాగునీరు అందించిన ఘనత కేసీఆర్‌దే అన్నారు. ప్రజలు ఆలోచించి నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.



ఈ కార్యక్రమంలో మిరుదొడ్డి గ్రామ బిఆర్ఎస్ యూత్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల కోసమే సిపిఎం పోరాటం

### -బిఆర్ఎస్, బీజేపి, కాం‌గ్రెస్‌లకు ఓటేస్తే ఆగమే
### -సిపిఎం అభ్యర్థిని గెలిపించండి
### -చేర్యాల ప్రాంతవాసి మోకు కనకారెడ్డి

కొమురవెల్లి, నవంబర్ 14, మనం న్యూస్‌ః నిరంతరం ప్రజా సమస్యల కోసం పోరాడే పార్టీ సిపిఎం పార్టీ అని, సిపియం పార్టీ జనగామ నియోజకవర్గ అభ్యర్థిగా బలపరిచిన అభ్యర్థినే గెలిపించాలని మోకు కనకారెడ్డి కోరారు. మంగళవారం మండలంలోని మర్రిముచ్చాల, గౌరాయపల్లి, కొమురవెల్లి, రాంసాగర్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కొమురవెల్లిలో







నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో గెలిచిన ఎమ్మెల్యేలు జనగామ నియోజకవర్గాన్ని ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజా సమస్యల పరిష్కారం చేయకుండా నియోజకవర్గాన్ని అత్యంత వెనుకబాటుకు గురి చేశారన్నారు. కేంద్రంలో బీజేపి ప్రభుత్వం నిత్యావసర సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలపై భారం వేసిందని, ప్రభుత్వ రంగాన్ని కార్పోరేట్ శక్తులకు అప్పగించి ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేస్తుందని మండిపడ్డారు. ప్రజల మధ్య కుల మతాల పేరుతో చిచ్చు రేపుతూ ప్రజా సమస్యలను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ తొమ్మిదన్నరేళ్ల కాలంలో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజాధనాన్ని లూటీ చేస్తుందన్నారు. నియోజకవర్గంలో బిఆర్ఎస్, కాం‌గ్రెస్, బీజేపిల నుండి పోటీ చేస్తున్న వారు జనగామ నియోజకవర్గంలోని సమస్యలపై పోరాడిన వారు కాదని, కేవలం ఓట్ల కోసమే వచ్చి ధన బలంతో ఓట్లు కొల్లగొట్టుకుపోవాలని చూస్తున్నారన్నారు. కావున ప్రజలు, రైతులు, యువత సిపిఎం పార్టీ బలపరిచిన అభ్యర్థినే భారీ మెజార్టీతో గెలిపించి జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. ఈ ఎన్నికల్లో సిపియం అభ్యర్థిని గెలిపించడం ద్వారా ప్రశ్నించే గొంతుకను అసెంబ్లీకి పంపినట్లు అవుతుందని, ప్రజా సమస్యల కోసం పోరాడుతారన్నారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి, చేర్యాల మాజీ జెడ్పిటిసి దాసరి కళావతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాళ్లబండి శశిధర్,గోపాల స్వామి, మండల కార్యదర్శి చిట్టిపల్లి సత్తిరెడ్డి, సర్పంచ్ చెరుకు రమణారెడ్డి, తాడూరు రవిందర్, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణారెడ్డి, భాస్కర్, ఆలేటి యాదగిరి, అత్తిని శార, దాసరి ప్రశాంత్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల దృష్ట్యా వాహనాలు క్షుణ్ణంగా తనిఖీ చేయాలి

### సిద్దిపేట పోలీస్ కమీషనర్ శ్వేత



మిరుదొడ్డి, నవంబర్ 14, మనం న్యూస్‌ః అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేయాలని సిపి శ్వేత సూచించారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ సందర్శించి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అనుమతులు లేకుండా సభలు, సమావేశాలు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్లను ప్రలోభపెట్టేందుకు ఎవరైనా మభ్యపెడితే చర్యలు తప్పవన్నారు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో ఏసిపి సురేందర్‌రెడ్డి, ఎన్నికల నోడల్ అధికారి చంద్రశేఖర్, దుబ్బాక సిఐ కృష్ణ, భూంపల్లి ఎస్ఐ భువనేశ్వర్‌తోపాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.



# దుబ్బాక గడ్డ బిఆర్ఎస్ అడ్డ

### -దుబ్బాకలో ఎగిరేది గులాబీ జెండాయే
### -కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్య

దుబ్బాక టౌన్, నవంబర్ 14, మనం న్యూస్‌ః త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో దుబ్బాక గడ్డపై ఎగిరేది గులాబీ జెండాయే అని 20వ వార్డు కౌన్సిలర్ లొంక రాజవ్వ లచ్చయ్య అన్నారు. మంగళవారం రోజున స్థానిక 20వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎప్పటికీ దుబ్బాక గడ్డ బీఆర్ఎస్ అడ్డా అన్నారు. దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా నిర్వహిస్తున్న ప్రచారంలో ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందని, ఈసారి దుబ్బాక గడ్డపై ఎగిరేది గులాబీ జెండాయే అన్నారు. కేసీఆర్ సారథ్యంలోని ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలే బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తాయన్నారు. ప్రజలు కాం‌గ్రెస్‌కు ఓటేస్తే కరెంటు, బీజేపికి ఓటేస్తే మోటార్లకు మీటర్లు పెట్టే రోజులు వస్తాయని, ఈ విషయాన్ని ఓటర్లు గుర్తుంచుకోవాలన్నారు. ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గెలుపుకై ప్రతి ఒక్కరు కారు గుర్తుకు ఓటేసి



ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ మహిళా నాయకురాలు శ్రీరామ్ సంగీత, నాయకులు లొంక నరేందర్, స్వర్గం శ్రీనివాస్, ఫారూఖ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం

సిద్దిపేట అర్బన్, నవంబర్ 14, మనం న్యూస్‌ః బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల సమీపంలోని వికాస్ హై స్కూల్, మిట్టపల్లి, గాంధీనగర్ అంగన్‌వాడి కేంద్రాల్లో ఘనంగా బాలల







దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వికాస్ హై స్కూల్‌లో విద్యార్థినీ విద్యార్థులు స్వయం పాలన దినోత్సవంలో పాల్గొన్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులై మిగతా విద్యార్థులకు తరగతులను బోధించారు. అనంతరం సాంస్కృతి కార్యక్రమాలు నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అంగన్‌వాడి కేంద్రంలో చిన్నారులతో నెహ్రూ చిత్రపాన్ని ఏర్పాటు చేసి దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో వికాస్ హై స్కూల్ ప్రిన్సిపల్ మధుమోహన్, రవి, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# పొడిచన్‌పల్లి ఉన్నత పాఠశాలలో మాక్ పోలింగ్

## ఓటింగ్‌పై విద్యార్థులకు అవగాహన

పాపన్నపేట, నవంబర్ 14, మనం న్యూస్ః పాపన్నపేట మండల పరిధిలోని పొడిచన్‌పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్నికల నామినేషన్, పోలింగ్ విషయమై ఈవియంలపై అవగాహన కల్పించడంతోపాటు ప్రయోగాత్మకంగా ఓటింగ్ నిర్వహించారు. ఈ ఓటింగ్‌లో సుమారు 145 మంది విద్యార్థులు పాల్గొనగా ఐదుగురు అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. వీరికి ఎన్నికల గుర్తులు సైతం కేటాయించారు. ఈ ఎన్నిక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు డాక్టర్ బి. దేవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఓటు ఆవశ్యకత, ఎన్నికల విధానంపై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు విలువ చాలా గొప్పదని, ఎన్నికల్లో ఓటు కూడా ఎంతో విలువైందన్నారు. ఒక్క ఓటుతో కూడా ఓడిపోయిన వారు కూడా ఉన్నారని, విద్యార్థులకు ఎన్నికల్లో జరిగే అవకతవకలు, ఎదురయ్యే సమస్యల గురించి వివరించడం జరిగింద న్నారు. ఈ ఎన్నికల అనంతరం కౌంటింగ్ కౌంటింగ్ ప్రక్రియలో గెలుపొందిన



వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. కిషన్, జి. భవాని ప్రసాద్, ఎ. వెంకటేశం, డి. గన్ను, కె. శ్రీలక్ష్మి, డి. రవి, జి. శ్రీనివాస్, అమీనా బేగం, పాషా తదితరులు పాల్గొన్నారు.



## కుకునూరుపల్లి పాఠశాలలో బాలచలిమి గ్రంథాలయం ప్రారంభం

కొండపాక, నవంబర్ 14, మనం న్యూస్ః కుకునూరుపల్లి ఉన్నత పాఠశాలలో బాల చలిమి గ్రంథాలయం, సైన్స్ ప్రయోగశాలను జిల్లా విద్యాశాఖాధికారి శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఈఓ మాట్లాడుతూ పుస్తక పఠనం వల్ల జ్ఞానం పెంపొం దుతుందన్నారు. శాస్త్రీయ విజ్ఞానం అలవడుతోందని, విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సత్తయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూడాలి

### జిల్లా జనరల్ అబ్జర్వర్ పవన్‌కుమార్



సంగారెడ్డి, నవంబర్ 14, మనం న్యూస్ః జిల్లాలో శాసనసభ ఎన్నికలు ప్రశాంత వాతావర ణంలో స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా అన్ని పార్టీలు సహకరించాలని జిల్లా జనరల్ అబ్జర్వర్ పవన్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా ఎన్నికల అధికారి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లాకు కేటాయించిన జనరల్ అబ్జర్వర్లు, ఎన్నికల అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు అందరూ సహకరించాలని, ఎలాంటి సందేహాలున్నా నివృత్తి చేసుకోవాలని, అన్ని విషయాలపై పూర్తి అవగాహనతో ఉండాలన్నారు. జిల్లా పోలీస్ అబ్జర్వర్, అడిషనల్ డిజిపి దయాళ్ గంగ్వార్ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలో జరుగుతున్న ఎన్నికల నిర్వహణ తీరును నిశితంగా పరిశీలిస్తున్నామన్నారు. ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అంతకుముందు జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ శరత్ ఆయా పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశాలు, ఎన్నికల ప్రవర్తన నియమావళి, ఎన్నికల ఖర్చుల నియంత్రణ పర్యవేక్షణపై పూర్తి అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, డిఆర్‌డిఓ నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## కిట్టు పంచిపెట్టు.. ఓటు ఒడిసి పట్టు



మెదక్/టేక్మాల్, నవంబర్ 14, మనం న్యూస్ః బిఆర్ఎస్ పార్టీ టేక్మాల్ మండల స్థాయి బిఆర్ఎస్ నాయకులు ప్రచారం ముమ్మరం చేశారు. మంగళవారం మండల పరిధిలోని చంద్రు తాండ, లక్ష్మణ్ తాండలలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమానికి సర్పంచ్ స్రవంతి సర్దార్, మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్పలు హాజరై మాట్లాడారు. పుట్టిన బిడ్డకు కేసీఆర్ కిట్‌లు అందించిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. పుట్టిన బిడ్డ నుండి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి ఏదో ఒక రూపంలో సంక్షేమ పథకాలు ప్రతి గడపకు అందుతున్నాయని, ఇది కేసీఆర్ ఘనతే అన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధి పనులు చూసి ఓటు వేయాలని, గ్రామస్థాయిలో ఎంతగానో గ్రామాభివృద్ధి జరిగిందన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా ప్రజలు కారు గుర్తుకే ఓటేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెరాస పార్టీ ప్రధాన కార్యదర్శి అవినాష్ కుమార్, సర్పంచ్ శ్వేతా చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపిటిసి మోహన్, నాయకులు, నాకులు భాస్కర్, సత్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కుర్తివాడ ఉన్నత పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం



పాపన్నపేట, నవంబర్ 14, మనం న్యూస్ః మండల పరిధిలోని కుర్తివాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నెహ్రూ జయంతి పురస్కరించుకొని బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్‌రావు నెహ్రూ చిత్రపటానికి పూల మాల వేసి కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు నాగభూషణం నెహూ జీవితం, చదువు గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులు పాటలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అంజా గౌడ్, శ్యామ్, శివకుమార్, లోక్యా, వెంకటేష్, శ్రీనివాస్‌రెడ్డి, భూలీ, బాయి, స్వప్న పాల్గొన్నారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిఈఓ



జగదేవ్‌పూర్, నవంబర్ 14, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలను సిద్దిపేట డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి మంగళవారం ఆకస్మిక తనిఖీ చేశారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆయన పాల్గొని విద్యర్థులతో మాట్లాడారు. ప్రతి విద్యార్థి నిత్యం పాఠశాలకు హాజరై బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల ద్వారా అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉపాధ్యాయులు బోధించే అంశాలను చక్కగా నేర్చుకోవాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు గ్రామంలోని చిన్నారులంతా ప్రభుత్వ పాఠశాలకు వచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి విద్యార్థుల నుండి సమాధానాలు తెలుసుకొని విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం పాఠశాలలో విధులు నిర్వమించే ఉపాధ్యాయురాలు సుధారాణి తమ పాపను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించడం పట్ల అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, ఉపాధ్యాయులు అశోక్, శేఖర్, సుధారాణి పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి కొమ్మూరి అరుణ పరామర్శ

కొమురవెల్లి, నవంబర్ 14, మనం న్యూస్ః కొమురవెల్లి మండల పరిధిలోని తపాస్‌పల్లి గ్రామంలో గత రెండు రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందిన వ్యక్తి కుటుంబాన్ని జనగామ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి సతీమణి అరుణ మంగళవారం పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ప్రచారంలో పాల్గొంటూనే కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారంలో ఓటర్లను అభ్యర్థించారు. అనారోగ్యంతో మృతి చెందిన వారి కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబాలకు అండగా ఉంటామన్నారు. రాబోయే ఎన్నికల్లో భారీ మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని, అధికారంలోకి రాగానే వారి కుటుంబాలకు అన్ని విధాలా తోడుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంఓ కొమురవెల్లి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, ఎంపిటిసి భర్త లింగంపల్లి కనకరాజ్, గౌరాయపల్లి ఎంపిటిసి భర్త కోయడ శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు రవి ఎక్కలేదు శ్రీనివాస్, స్వాములపల్లి రమేష్,



లింగంపల్లి సురేష్, మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ కార్డే ఇవ్వనోడు సన్నబియ్యం ఎలా ఇస్తాడు?



మొదటి పేజీ తరువాయి..

చేస్తామన్న సీఎం కేసీఆర్ ఇప్పటికీ పూర్తిగా చేయకుండా రైతులపై వడ్డీ భారం వేసి మళ్లీ రుణమాఫీ చేస్తానని చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. గ్యాస్ సిలిండర్ ధర పెరిగినపుడు కేంద్రంపై విరుచుకుపడ్డ బిఆర్ఎస్ నేడు ఎన్నికల సమయంలో రూ.400లకే గ్యాస్ ఇస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడం కేసీఆర్ ప్రభుత్వ దివాలాకోరుతనానికి నిదర్శనమన్నారు. ఇబ్రహీంపూర్, రుక్మాపూర్ గ్రామాల్లోని 104, 107 నెంబర్లలోని అటవీ భూమికి సంబంధించి పట్టాలు ఇప్పించడానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం చేపడుతున్న చర్యలను ఆయన ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రఘునందన్‌రావును అడ్డుకునేందుకు పలువురు యువకులు ప్రయత్నించగా బీజేపి కార్యకర్తలు వారిని తరిమికొట్టారు. పోలీసులు సకాలంలో స్పందించి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో చేగుంట వైస్ ఎంపిపి మున్నూరు రామచంద్రం, గొల్లపల్లి సర్పంచ్ ఎల్లారెడ్డి, రెడ్డిపల్లి ఎంపిటిసి శంభుని రవి, మాజీ ఎంపిపి పాండు, మండల పార్టీ అధ్యక్షులు చింతల భూపాల్, నియోజకవర్గ కో కన్వీనర్ గోవింద కృష్ణ, సీనియర్ నాయకులు వెంగళరావు, మాజీ సర్పంచ్‌లు నాగభూషణం, యువమోర్చ మండల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ గౌడ్, ఏఎంసి మాజీ ఛైర్మన్ సుజాత, మహిళా మోర్చ



అధ్యక్షురాలు లావణ్య, ఉప సర్పంచ్ రామచంద్రం, భూపతి, గిరి గౌడ్, స్వామి, బీజేపి నాయకులు బిక్షపతి, రతన్, నాగరాజు, తలారి బిక్షపతి, యాదగిరితోపాటు తదితరులు పాల్గొన్నారు.

**-దుబ్బాకలో...** దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని చెల్లాపూర్, మండల పరిధిలోని రాజక్కపేట గ్రామాల్లో బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లుగా దుబ్బాక - ముస్తాబాద్ రోడ్డును ఎమ్మెల్యేగా గెలిచిన ఏ నాయకుడు కూడా పట్టించుకున్న





పాపాన పోలేదని, తాను గెలిచిన రెండున్నర సంవత్సరాలలోనే దుబ్బాక-ముస్తాబాద్ రోడ్డును రూ.12 కోట్ల సిడిఎఫ్ నిధులు మంజూరు చేయించడం జరిగిందన్నారు. పదేళ్ల నుండి ఎంపిగా ఉన్న కొత్త ప్రభాకర్‌రెడ్డి ఏనాడు కూడా ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం కృషి చేయలేదని, నేను గెలిచాకే దుబ్బాకకు వంద పడకల ఆసుపత్రిని పూర్తి చేయించానన్నారు. చెల్లాపూర్ గ్రామంలో పంట నష్టపోయిన రైతాంగానికి రూ. 10 వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరితే రైతు పక్షపాతి అని చెప్పుకునే ఈ ప్రభుత్వం ఇంత వరకు రైతులకు పంటనష్టం నిధులు విడుదల చేయకపోవడం బాధాకరమన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇంటికి వచ్చే కరెంటు బిల్లు రెట్టింపు అయిందని, పేద ప్రజల నడ్డి విరిచిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. రాష్ట్రంలో బీజేపి అధికారంలోకి వస్తే ఇంటికి ఇద్దరికి కూడా ఆసరా పింఛన్‌లు అందిస్తామన్నారు. రాష్ట్రంలో దుబ్బాక అంటే ఎవరూ గుర్తుపట్టే వారు కాదని, కానీ తాను గెలిచాకే దుబ్బాక నియోజకవర్గాన్ని భారతదేశమంతా మారుమోగిందని, ఇప్పుడు ఈ ప్రాంత ప్రజలు ఎక్కడికి వెళ్లినా మీది దుబ్బాకా..! అని గుర్తు పట్టడం గర్వంగా ఉందన్నారు. ఈ ప్రాంత ప్రజలు చైతన్యవంతులని, బిఆర్ఎస్ కల్లబొల్లి మాటలు నమ్మేందుకు సిద్ధంగా లేరన్నారు. కొంతమంది క్వాటర్ సీసాలు ఇచ్చి బీజేపి నాయకులపై ఉసిగొల్పుతున్నారని, ఎవరెన్ని కుట్రలు చేసినా భయపడబోమన్నారు. మరొకమారు ఐదేండ్లు అవకాశమిస్తే మరింత అభివృద్ధిపరుస్తానని, ఈ ఎన్నికల్లో కమలం గుర్తుపై ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంబటి బాలేష్ గౌడ్, అసెంబ్లీ కన్వీనర్ ఎస్ఎన్‌చారి, మున్సిపల్ అధ్యక్షుడు కిష్టమ్మగారి సుభాష్‌రెడ్డి, శక్తి కేంద్రం ఇంచార్జ్ సత్తు తిరుమల్‌రెడ్డి, కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు అంబటి శివప్రసాద్ గౌడ్, బుగ్గరాజు, ఆకుల సంతోష్, ఎర్రగొల్ల శ్రీను, కొండె ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో చేరికలు...** బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించడం లేదంటూ ఆ పార్టీ సీనియర్ నాయకులు రంగనమైన మల్లేశం అన్నారు. మంగళవారం మిరుదొడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు. చేరిన వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన రంగమైన మల్లేశం మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు గెలిచిన తర్వాతనే దుబ్బాక నియోజకవర్గంలో అభివృద్ధి పథాన సాగిందన్నారు. నియోజకవర్గ ప్రజల పక్షాన గళమెత్తిన వ్యక్తి రఘునందన్‌రావు అని కొనియాడారు. ఆయన గెలుపుకు తమవంతుగా శాయశక్తులా కృషి చేస్తామన్నారు. చేరిన వారిలో గొట్టం కృష్ణ, పిట్ల రాములు, గొట్టం శివలింగం, కరిపె సురేష్‌తోపాటు బీజేపి నాయకులు పిట్ల స్వామి, తోట భూపాల్‌రెడ్డి, ఉసికె కనకరాజుతోపాటు తదితరులు ఉన్నారు.

**దౌల్తాబాద్‌లో...** దౌల్తాబాద్ మండల పరిధిలోని దీపాయంపల్లి గ్రామ ఉప సర్పంచ్‌తోపాటు పలువురు వార్డు మెంబర్లు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు. గ్రామ ఉప సర్పంచ్ గొల్ల దుర్గవ్వ, 5వ వార్డు మెంబర్ నారెడ్డి నరసింహారెడ్డితోపాటు పలువురు బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు గొల్ల స్వామి, బిఆర్ఎస్ నాయకులు కురుమ నాంపల్లి, కురుమ స్వామి, కురుమ కుమార్, చిక్కుడు మల్లేష్, నారెడ్డి నరసింహారెడ్డి, నర్సారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, విట్టల్‌రెడ్డి, నారాయణరెడ్డి, దేవుడి జనార్ధన్, దేవుడి శ్రీనివాస్‌రెడ్డి, నాగిరెడ్డి, ఇంద్రసేనారెడ్డి, నవీన్‌రెడ్డి, నరేందర్‌రెడ్డిలు దుబ్బాక బీజేపి అభ్యర్థి రఘునందన్‌రావు సమక్షంలో బీజేపిలో చేరారు. ఆయన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.











# నియోజకవర్గంలో ప్రతిపక్షాలకు చోటు లేదు

### జోరుగా బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

గజ్వేల్/జగదేవ్‌పూర్, నవంబర్ 14, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని జంగంరెడ్డిపల్లి, తీగుల్ నర్సాపూర్, చాట్లపల్లి, వట్టిపల్లి, బస్వాపూర్, మునిగడప, తిమ్మాపూర్, అనంత సాగర్, తీగుల్ గ్రామాల్లో ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో సీఎం కేసీఆర్ తరుపున ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, జగదేవ్‌పూర్ ఇంచార్జ్ రాధాకృష్ణశర్మతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల ఉత్సాహం చూస్తుంటే సీఎం కేసీఆర్‌కు లక్ష పై చిలుకు మెజార్టీ రాబోతుందన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజలందరూ బిఆర్ఎస్ పార్టీకి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. నియోజకవర్గంలో ప్రతిపక్షాల డిపాజిట్లు గల్లంతవడం ఖాయమని, సీఎం కేసీఆర్ దేశంలో ఎక్కడాలని విధంగా రాష్ట్ర ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అవినీతి లేకుండా గడప గడపకు అందిస్తున్నారన్నారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రజల సంక్షేమాన్ని మరింత పెంచేదిగా ఉందన్నారు. నేడు బిఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత కరెంటు, నాణ్యమైన విద్యుత్, సబ్సిడీపై యూరియా, రైతుబంధు వంటివి అందిస్తూ రైతు ప్రభుత్వంగా నిలిచిందని, మహిళల కోసం ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీటిని సరఫరా చేస్తూ మహిళల కష్టాలుతీర్చిన ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పనుగట్ల శ్రీనివాస్ గౌడ్, ఎంపిపి బాలేశం గౌడ్, జెడ్పిటిసి సుధాకర్‌రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ ఇంద్రసేనారెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రంగారెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రాచర్ల నరేష్, ఎంపిటిసిల ఫోరం జిల్లా అధ్యక్షులు కిరణ గౌడ్, మండల అధ్యక్షులు కావ్య దర్గయ్యతోపాటు తదితరులు పాల్గొన్నారు. –గజ్వేల్‌లో... ప్రజలు పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని, ఈసారి ఎన్నికల్లో కేసీఆర్‌కు భారీ మెజార్టీ ఇవ్వాలని గజ్వేల్ ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం గజ్వేల్‌లో మండల పార్టీ అధ్యక్షులు బెండె మధు ఆధ్వర్యంలో జాలిగామ గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో తెల్ల రేషన్ కార్డు ఉన్న వారందరికీ కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు మూడు గంటలకరెంటు ఇచ్చే కాంగ్రెస్ కావాలో, 24 గంటల కరెంటు ఇచ్చే బిఆర్ఎస్ కావాలో తేల్చుకోవాలన్నారు. సీఎం కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు, గజ్వేల్ నియోజకవర్గ అభివృద్ధికి చేసిన కృషే మరోసారి బిఆర్ఎస్‌ను గెలిపిస్తుందన్నారు. అనంతరం బీజేపి, కాంగ్రెస్ పార్టీల నుండి సుమారు 50 మంది బిఆర్ఎస్‌లో చేరగా ఆయన వారిని పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి దాసరి అమరావతి, జెడ్పిటిసి పంగ మల్లేశం, ప్యాక్స్ చైర్మన్ వెంకటేష్ గౌడ్, రైతుబంధు సమితి అధ్యక్షులు మద్ది రాజిరెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణ గౌడ్, మండల సమన్వయ సమితి సభ్యులు వెంకట్ నర్సింహారెడ్డి, దయాకర్‌రెడ్డి, మద్దూరి శ్రీనివాస్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రఘుపతిరెడ్డి, చిన్న మల్లయ్య, సర్పంచ్ శివయ్య, నాయకులు రమేష్ గౌడ్, పిడిచెడ్ నర్సింహారెడ్డి, అశోక్‌రావు, కుమార్, మోహన్‌బాబు, మల్లయ్య, శివకుమార్, గౌస్, నరేందర్‌రెడ్డి, లక్ష్మణ్, ఎల్లం తదితరులు పాల్గొన్నారు.








### విద్యావంతులను గెలిపిస్తేనే అభివృద్ధి

### -జగ్గారెడ్డి, చింత ప్రభాకర్ పాలనలో పదేళ్లు అభివృద్ధి వెనక్కి: దొడ్ల వెంకట్



సదాశివపేట, నవంబర్ 14, మనం న్యూస్ః సంగారెడ్డి నియోజకవర్గ ప్రజలు విద్యావంతులను గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమని ప్రజా శక్తి పార్టీ అభ్యర్థి వెంకట్ అన్నారు. సదాశివపేటలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. జగ్గారెడ్డి, చింత ప్రభాకర్ వల్ల నియోజకవర్గంలో అభివృద్ధి పదేళ్లు వెనిక్క వెళ్లిందని ఆరోపించారు. నియోజకవర్గ ప్రజలు వారికి ఓటు వేస్తే ఇంకో ఇరవై ఏళ్లు అభివృద్ధి వెనక్కి తీసుకుపోతారని, తద్వారా ప్రజలు ఆలోచించి విద్యావంతులైన తనను నిండు మనసుతో ఒక్కసారి ఆశీర్వదించి గెలిపిస్తే అభివృద్ధి చేస్తానన్నారు. జగ్గారెడ్డి గల్లీకో ఏటిఎం అన్నాడని, ప్రభాకర్ ప్రభుత్వాసుపత్రిని ఊరి బయట, స్మశానాన్ని హైవే పక్క ఏర్పాటు చేశారని, అభివృద్ధి అంటే అది కాదని, జగ్గారెడ్డి సదాశివపేటలో ఐదు వేల మందికి ఇచ్చిన ప్లాట్లు ఏమయ్యాయలో ప్రజలకు సమధానం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

### ఎన్నికల ఫిర్యాదులు నేరుగా తెలియజేయండి

### పటాన్‌చెరు జనరల్ అబ్జర్వర్ నజీం జైఖాన్



సంగారెడ్డి, నవంబర్ 14, మనం న్యూస్ః పటాన్‌చెరు అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఏవైనా ఫిర్యాదులున్నట్లయితే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని పటాన్‌చెరు సాధారణ ఎన్నికల జనరల్ అబ్జరవ్ నజీమ్ జై ఖాన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. పటాన్‌చెరు మండలం భానూర్‌లోని భారత్ డైనమిక్స్ లి., మంజీరా గెస్ట్ హౌజ్‌లలో బసచేస్తున్నట్లు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి ఉల్లంఘనలు, ఫిర్యాదులుంటే నేరుగా లేదా 81436 58070 నెంబర్‌పై తనకు ఫిర్యాదు చేయాలని తెలిపారు.

## ఒట్టేసి చెప్పమ్మా... ఓటు కాంగ్రెస్ కేనా...?

### ఓటర్లను ఓటు అభ్యర్థించిన కాంగ్రెస్ అభ్యర్థి రాజనర్సింహా

మెదక్/టేక్మాల్, నవంబర్ 14, మనం న్యూస్ః అమ్మ ఒట్టేసి చెప్పు... నీ ఓటు కాంగ్రెస్‌కేనా అంటూ ఆందోల్ కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహా ఓటర్లను ఓటు అభ్యర్థించారు. మంగళవారం మండల పరిధిలోని చెరువు ముందర తండాలో ప్రచారం నిర్వహిస్తూ ఇంటింటా ఓటర్లను ఓటు అభ్యర్థించారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను ఖచ్చితంగా అమలు చేస్తామన్నారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన మాట నిలబెట్టుకున్న పార్టీ అని, ఇందిరమ్మ రాజ్యం రావాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం సూరంపల్లి, కమ్మరికత్త, వేల్పుగొండ ఎల్లుపేట గ్రామాల్లో పర్యటించారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, యువజన సంఘం అధ్యక్షులు సంగమేశ్వర్ గౌడ్, నాయకులు మాన్ కిషన్, రాజా గౌడ్, విద్యాసాగర్, అంజయ్య, రవి, కడుపు వెంకయ్య, సత్యనారాయణ, మల్లారెడ్డి, భక్తుల కిషోర్, అనిల్, వరాల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం అందజేత

జగదేవ్‌పూర్, నవంబర్ 14, మనం న్యూస్ః జగదేవ్‌పూర్ మండల పరిధిలోని చిన్నకిష్టాపూర్ గ్రామంలో, బస్వాపూర్ గ్రామంలో ఇటీవల మృతిచెందిన బాధిత కుటుంబాలైన జూపల్లి బాలయ్య, బస్వరాజు పెద్ద నారాయణ కుటుంబాలను నియోజకవర్గ స్థాయి రజక సంఘం అధ్యక్షులుగా ఎన్నికైన మండల సంఘం అధ్యక్షులు రాచమల్ల ఎల్లేష్ ఆధ్వర్యంలో పలువురు రజక సంఘం నాయకులు పరామర్శించి రూ.5 వేల చొప్పున ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ఎల్లేష్ మాట్లాడుతూ ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాల్లో వెనుకబా టుకు గురవుతున్న రజకులు ఐకమత్యంతో ముందుకు సాగి సమస్యల పరిష్కారం కోసం పోరాటం సాగించాలన్నారు. వేలాది రజకుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నిక కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గజ్వేల్ నియోజకవర్గ రజకుల సమస్యల పరిష్కారం కోసం తన శాయశక్తులా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవాధ్యక్షులు అక్కారం నర్సింలు, ఉపాధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, రాచకొండ యాదగిరి, జూపల్లి రాజశేఖర్, కోశాధికారి రాచకొండ బాల్‌నర్సయ్య, నాయకులు రాచమల్ల నర్సింలు, పాండు, జూపల్లి మహేందర్, భాస్కర్, ప్రశాంత్, దాచారం బిక్షపతి, శంకర్, కుమార్ పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పాలనలో ఒక తరం భవిష్యత్ కోల్పోయింది

సిద్దిపేట రూరల్, నవంబర్ 14, మనం న్యూస్: ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా ఒక తరం భవిష్యత్తును కోల్పోయిందని బిజెపి సిద్దిపేట ఎమ్మెల్యే అభ్యర్థి దూది శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని కాళ్లకుంట, ఇందిరానగర్, ముర్షద్‌గడ్డ కాలనీలతోపాటు రూరల్ మండలం వెంకటాపూర్, బుస్సాపూర్, తోర్నాల గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి హరీష్‌రావు అభివృద్ధి పేరు చెప్పి ప్రజాధనాన్ని దోచుకుంటున్నాడని ఆయన అన్నారు. పదేళ్ల కాలంలో కొత్తగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేని ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు రేషన్ కార్డు తప్పనిసరి అవడంతో రేషన్ కార్డు లేని పేద ప్రజలు నష్టపోతున్నార్నారు. ఈ పదేళ్ల కాలంలో వివాహాలై పిల్లలు పెరిగి పెద్దయి పదేళ్లు వచ్చినా కూడా రేషన్





కార్డులో పేరు నమోదు కాకపోవడం ఒక్క తెలంగాణలోనే సాధ్యమైందన్నారు. ఆహారభద్రతా కార్డులో చనిపోయిన వారి వివరాలు తొలగిస్తూ కొత్త వారికి ఎందుకు అవకాశం ఇవ్వడం లేదని ప్రశ్నించారు. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను పంపిణీ చేయడంలో కూడా హరీష్‌రావు పూర్తిగా విఫలమయ్యారని విమర్శించారు. పేద ప్రజల కోసం డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు బిఆర్ఎస్ కార్యకర్తలకే దక్కాయన్నారు. కోమటి చెరువు పేరు చెప్పి కోట్ల రూపాయలను దండుకున్నారని, కోమటి చెరువు కోమటి కుంటగా చేసిన ఘనత హరీష్‌రావుకే దక్కిందన్నారు. ప్రజలందరూ ప్రతి విషయాన్ని గమనించి ఈ ఒక్కసారి తనకు అవకాశం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు విద్యాసాగర్, బీజేపి పట్టణ అధ్యక్షుడు పత్రి శ్రీనివాస్ యాదవ్, ఉపేందర్, బాసంగారి వెంకట్, చెంది సత్యనారాయణ, గోనె మార్కండేయులు, రాపెల్లి శ్రీనివాస్, సాయికిరణ్, వేణు, అశోక్, కృష్ణ, కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్



సంగారెడ్డి, నవంబర్ 14, మనం న్యూస్: సంగారెడ్డి జిల్లాలో ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో వ్యవసాయ శాఖ, రైస్ మిల్లర్లు, ట్రాన్స్‌కో కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్‌మిల్లర్లు నిర్ణీత గడువులోపు కస్టం మిల్లింగ్ రైస్ పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు ఇబ్బంది కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని అధికారులకు సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం ఏ రోజుకారోజు సరఫరా అయ్యేలా చూడాలని డిసిఓ, డిఆర్డిఓకు సూచించారు. ఇప్పటి వరకు 26 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. ధాన్యం విక్రయాలకు వాహనాలు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, మిల్లర్లు వచ్చిన ధాన్యాన్ని వెంటనే దించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ మాధురి, డిసిఓ ప్రసాద్, వ్యవసాయ శాఖ జేడి నరసింహారావు, డిఎస్ఓ వనజాత, సివిల్ సప్లై డిఎం సుగుణ బాయ్, ఏపిడి సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్‌లో కేసీఆర్‌ను గద్దె దించుతాం

### -స్వతంత్ర అభ్యర్థి నీరుడి స్వామి



గజ్వేల్, నవంబర్ 14, మనం న్యూస్: గజ్వేల్లో ప్రజలంతా ఏకమై తమకున్న అమూల్యమైన ఓటు ద్వారా కేసీఆర్‌కు బుద్ధి చెప్పాలని, కేసీఆర్‌ను గజ్వేల్‌లో ఈసారి గద్దె దించుతామని స్వతంత్ర అభ్యర్థి నీరుడి స్వామి అన్నారు. గజ్వేల్‌లో ఏ ఒక్కరికి కూడా డబుల్ బెడ్‌రూమ్ ఇవ్వలేదని, రైతు రుణమాఫీ కాలేనప్పుడు ఏ రకంగా ప్రజల నుండి ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు. దళితబంధు గజ్వేల్‌లో ఒక్కరికి కూడా ఇవ్వలేదని, బిసిబంధు, మైనార్టీబంధు అందరికీ ఇవ్వాలని, తొమ్మిదేళ్ల నుండి నేటి వరకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వని చేతకాని ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. తొమ్మిదేళ్లలో కేసీఆర్ ఒక్కరోజు కూడా ప్రజల మధ్యకు వచ్చింది లేదని, నేడు ఓట్లు అడిగే దమ్ముందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా గజ్వేల్ ప్రజలు, నిరుద్యోగులు మేల్కొని ఓటు హక్కును కేసీఆర్‌ను ఓడించేందుకు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మరోసారి కేసీఆర్‌ను గెలిపిస్తే మన భూములు కూడా మనకు కాకుండా పోతాయన్నారు.

### జోరుగా ప్రచారం ప్రారంభించిన పులిమామిడి రాజు



సదాశివపేట, నవంబర్ 14, మనం న్యూస్: సంగారెడ్డి నియోజకవర్గ బీజేపి అభ్యర్థి పులిమామిడి రాజు జోరుగా ప్రచారం ప్రారంభించారు. సదాశివపేటలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ప్రచారానికి శ్రీకారం చుట్టారు. ఈసారి నియోజకవర్గ ప్రజల మద్ధతుతో సంగారెడ్డి మీద కాషాయ జెండా ఎగురవేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకువెళ్తామన్నారు.

## ఎన్నికల కోడ్‌తో మండల దీక్షలకు తాత్కాలిక అంతరాయం

### సర్పంచ్ భాను ప్రకాష్‌రావు



జగదేవ్‌పూర్, నవంబర్ 14, మనం న్యూస్: ఎన్నికల కోడ్ నేపథ్యంలో తీగుల్ గ్రామాన్ని నూతన మండలంగా చేయాలని గత 471 రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలకు మంగళవారం ఏసిపి రమేష్ తెరదించారు. ఎన్నికల నేపథ్యంలో దీక్షలు చేయరాదని మండల సాధన సమితి సభ్యులను ఎస్ఐ చంద్రమోహన్‌తో కలిసి సముదాయించి దీక్షను తాత్కాలికంగా విరమింపజేశారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున దీక్షలకు అనుమతి లేదని, అనవసరంగా కేసుల్లో ఇరుక్కోవద్దని పోలీసులకు అందరూ సహకరించాలని కోరారు. చేర్యాల డివిజన్ రఘునాథపురంలో కూడా దీక్షలు విరమించినట్లు ఏసిపి తెలిపారు. మండల సాధన సమితి సభ్యులు మాట్లాడుతూ సుదీర్ఘ నిరాహార దీక్ష విరమించడం తాత్కాలికమే అని, మండల సాధన కోసం ఎన్నో పోరాటాలు చేయడం జరిగిందన్నారు. అన్ని అర్హతలున్న తీగుల్ గ్రామాన్ని బిఆర్ఎస్ మండలంగా ప్రకటించకపోవడం శోచనీయమన్నారు. తీగుల్ మండలం అనేది గ్రామ ప్రజల చిరకాల స్వప్నమని, మండల విషయంలో గ్రామం నివురుగప్పిన నిప్పులా ఉందని హెచ్చరించారు.

## చింత ప్రభాకర్ సమక్షంలో బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



కొండాపూర్, నవంబర్ 14, మనం న్యూస్: కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు చింత ప్రభాకర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి ఆయన పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ అభివృద్ధి సంక్షేమం, చింత ప్రభాకర్ నాయకత్వంలో తాముంటామన్నారు. పార్టీలో చేరిన వారిలో నందుగౌడ్, శ్రీకాంత్‌రెడ్డి, పి. శ్రీకాంత్ , ఎర్ర శ్రీను, మర్పల్లి కృష్ణ గౌడ్, మహేందర్, మంద శ్రీకాంత్, ఖాజా, సమీర్, గంజిగూడెం శవాన్, పట్లోళ్ల గోపిరెడ్డి, మహిపాల్, మణయ్య, సురేష్, వినయ్, కుమ్మరి రాజు, మౌనేష్, కిష్యయ్య, మహేష్, రాజులు ఉన్నారు.

## జోరుగా కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

### గ్రామస్తుల ఓట్లు ములపు.. జగ్గారెడ్డి గెలుపు పక్కా



కొండాపూర్, నవంబర్ 14, మనం న్యూస్: కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఇంటింటి ప్రచారం మల్కాపూర్‌లో జోరుగా సాగింది. మంగళవారం కొండాపూర్ మండలం మల్కాపూర్‌లో కాంగ్రెస్ నాయకులు విజయభాస్కర్‌రెడ్డి, కుమార్ ఆధ్వర్యంలో ఇంటింటి కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు జగ్గారెడ్డి తనయుడు భరత్‌సాయిరెడ్డికి హారతులతో ఘన స్వాతం పలికారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అంతకుముందు భారీ ర్యాలీ నిర్వమించారు. అనంతరం భరత్‌సాయిరెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు ఎక్కడా అమలు కాలేదని, వారి కుటుంబానికి మాత్రం అన్ని రకాలుగా సంపాదించుకున్నారు కానీ ప్రజలకు ఒరిగిందేమీ లేదన్నారు. నేడు కాంగ్రెస్ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అమలు చేయడం జరుగుతుందని, ఇందుకు ప్రజలంతా తమ ఓటును హస్తం గుర్తుకు వేసి జగ్గారెడ్డిని నియోజకవర్గంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. కేసీఆర్ రాష్ట్ర ఖజానాను కొల్లగుడుతున్నాడు తప్ప ప్రజలకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని, కొడుకు, అల్లుళ్ల వందల కోట్ల స్కామ్ చేసినా నేడు వారి కుటుంబానికి బిఆర్ఎస్ అండగా నిలుస్తుందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక, రైతులకు రుణమాఫీ కాక ప్రజలంతా అతలాకుతలం అవుతున్నా బిఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా ప్రజల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కావున ప్రజలంతా బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి పంపాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు ప్రభు, ఎంపిపి మనోజ్‌రెడ్డి, ఎంపిటిసిలు నర్సింహారెడ్డి, మల్కాపూర్ గ్రామాధ్యక్షులు అనిల్‌కుమార్, దిలీప్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.



–పార్టీలోకి చేరికలు.... కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలకు ఆకర్షితులై కొండాపూర్ మండలంలో ప్రజలు బీజేపి, బిఆర్ఎస్ నుండి భారీగా యువత, నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. మానసానిపల్లి నుండి 50 మంది మాజీ ఎంపిటిసి ఆధ్వర్యంలో రామచంద్రారెడ్డి, జంగారెడ్డి సాబిర్, కుమార్, మహేందర్, శ్రీనివాస్, రాములు, హనుమంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మల్లేపల్లికి చెందిన బీజేపి, బిఆర్ఎస్ నాయకులు, ఉప సర్పంచ్లు తదితరులు విజయ రామారావు తన బృందంతో కాంగ్రెస్‌లో జగ్గారెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్నారు.










# గంపగుత్తగా

**-జననేతకు జేజేలు**

**-ఏకమవుతున్న గ్రామాలు, కుల సంఘాలు**


సిద్దిపేట, నవంబర్ 14, మనం న్యూస్ ప్రతినిధిః రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో నిలిచిన హరీష్‌రావుకు గంపగుత్తగా ఓట్లంటూ ఊర్లకు ఊర్లు ఏకమవుతున్నాయి. కుల సంఘాలు సైతం తమ మద్ధతు హరీష్‌రావుకే అంటూ జై కొడుతున్నాయి. ప్రచారంలోనూ సిద్దిపేట నియోజకవర్గంలో ప్రజలు జై కొడుతున్నాయి. సిద్దిపేట పట్టణంలోని 31, 32, 33, 34 వార్డుల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు స్థానిక నేతలు. మున్సిపల్ వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, కొండం సంపత్‌రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మన్ రాజనర్సుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచారానికి అపూర్వ స్పందన లభిస్తోంది.





**-రాఘవాపూర్‌లో...** సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ప్రచారంలో భాగంగా సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, జెడ్పిటిసి శ్రీహరి గౌడ్, ఎంపిపి గన్నమేని శ్రీదేవిలు పాల్గొన్నారు. గ్రామస్తులు పెద్ద ఎత్తున గ్రామ పంచాయతీ వరకు భారీ ర్యాలీ తీసి బాణాసంచా పేల్చారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ సీఎం కేసీఆర్ ముందు చూపుతో ఎన్నో కొత్త పథకాలు తీసుకువచ్చారన్నారు. ఏ కష్టమొచ్చినా ముందుండి నడిపించే నాయకుడు హరీష్‌రావు అన్నారు. ప్రజలందరూ ప్రజాభిమానికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. గతంలో ఇచ్చిన రికార్డు మెజార్టీకంటే ఈసారి మరింత మెజార్టీనిచ్చి మన రికార్డు మనమే బద్ధలు కొట్టాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమేష్, గ్రామ పాలకవర్గం, విద్యార్థి విభాగం నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు, ఎంపిటిసి తదితరులు పాల్గొన్నారు.

**-ఇమాంబాద్‌లో...** 15వ వార్డు ఇమాంబాద్‌లో బిఆర్ఎస్ పార్టీ ప్రచారం జోరుగా నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ మంత్రి హరీష్‌రావు చేసిన అభివృ ద్ధిని తెలుపుతూ ప్రచారాన్ని కొనసాగించారు. కౌన్సిలర్ పాతూరి సులోచన శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఎవరెన్ని మాటలు చెప్పినా మోసపోవద్దని, ప్రజా నాయకుడైన హరీష్‌రావునే







గెలిపించాలన్నారు. సిద్దిపేటను మహానగరాలకు ధీటుగా అభివృద్ధి చేశాడని, మున్ముందు రోజుల్లో కూడా మరింత అభివృద్ధి హరీష్‌రావుతోనే సాధ్యమన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ ఫలాలు అందాయని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ ఫలాలు అందాలంటే బిఆర్ఎస్‌కే ఓటేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ ఆవుల యాదగిరి, యూత్ అధ్యక్షులు గూడ సతీష్‌రెడ్డి, సీనియర్ నాయకులు దామోదర్‌రెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, కృష్ణ, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**- ప్రత్యేక పూజలు చేసిన నాయకులు**

బిఆర్ఎస్ ప్రభుత్వం మూడవసారి విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టాలని కోరుతూ సిద్దిపేట బిఆర్ఎస్ నాయకులు బచ్చు రమేష్, ఐత రత్నాకర్, పోశెట్టి శ్రీకాంత్, కూర బద్రినాథ్, మురంశెట్టి సంతోష్‌లు దుబ్బాక మండలంలోని దుబ్బరాజరాజేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

**-నంగునూరులో....**రాష్ట్రంలో ముచ్చటగా మూడోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడడం ఖాయమని మండల శాఖ అధ్యక్షులు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డిలు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన నంగునూరులో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే తిరిగి బిఆర్ఎస్‌ను భారీ మెజార్టీతో గెలిపిస్తాయన్నారు. అన్ని గ్రామాల్లో ముమ్మర ప్రచారం సాగుతోందని, ప్రజల నుండి బిఆర్ఎస్‌కు భారీ స్పందన లభిస్తుందన్నారు. ఈసారి సిద్దిపేట నియోజకవర్గ అభ్యర్థి హరీష్‌రావుకు లక్ష యాభై వేల పై చిలుకు మోజార్టీతో గెలిపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. కేసీఆర్ హ్యాట్రిక్ సీఎంగా నిలవనున్నారని, ఇప్పటికే దాదాపు అన్ని గ్రామాల్లో ఓటర్లంతా బిఆర్ఎస్ వైపే ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డి, ఏఎంసి మాజీ ఛైర్మన్‌లు వేముల వెంకట్‌రెడ్డి, రాగుల సారయ్య, సంఘు పురేందర్, సీనియర్ నాయకులు దువ్వల మల్లయ్య, రైతుబంధు మండల అధ్యక్షులు కిష్టారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ ఎల్లంకి మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





# కాకతీయ పాఠశాలలో ఘనంగా చిల్డ్రన్ డే వేడుకలు

సిద్దిపేట అర్బన్, నవంబర్ 14, మనం న్యూస్ః భారతదేశ మొదటి ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవాన్ని స్థానిక కాకతీయ టెక్నో స్కూల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ జాతీయ నాయకుల వేషధారణలో, భారతమాత, తెలంగాణతల్లి, రైతు, అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, నెహ్రూ, భగత్‌సింగ్ వంటి వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ , ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గు మల్లారెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, వారికి నేటి నుండే సంస్కృతి సాంప్రదాల గురించి, దేశ ఔన్నత్యం, జాతీయ నాయకులు, దేశభక్తుల చరిత్రలు తెలియజేయడం ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరిలో దేశభక్తి





భావన పెంపొందించడమే తమ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ కవిత, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.